# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 25.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 20 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

మంగళవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి రాత్రి 11-11 వరకు. నక్షత్రం: శ్రవణం పగలు 2-33 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-18 నుంచి రాత్రి 7-49 వరకు. రాహుకాలం: పగలు 3-35 నుంచి సాయంత్రం 5-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-22 నుంచి ఉదయం 9-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-13 నుంచి రాత్రి 11-57 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-18 నుంచి మర్నాడు ఉదయం 6-49 వరకు. సంకష్టహర చతుర్థి రాత్రి 10-05 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## అయ్యో రామా!



అయోధ్య గర్భగుడిలో లీకేజీ!

- చిన్న వర్షానికే కారుతున్న నీరు
- విగ్రహ ప్రతిష్ఠ చోటే లీకేజీ > 7
- ధ్రువీకరించిన ప్రధాన పూజారి
- దర్యాప్తు చేపట్టాలని డిమాండ్

## సెమీస్‌లోకి టీమ్‌ఇండియా



- ధనాధన్ ఇన్నింగ్స్‌తో రోహిత్ విజృంభణ
- ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం > 12


# అసలు కాంగ్రెస్ ఖూనీ!

## రేవంత్ చర్యలతో హస్తం పార్టీ విలవిల.. వలస నేతలతో పాతకాపులకు చెక్!



### కాంగ్రెస్‌లో కొత్తగా 'చేరికల' మంత్రి?

- బీఆర్ఎస్ నుంచి చేరికలన్నీ ఆ మంత్రి ఆధ్వర్యంలోనే..
- 'ఫిరాయింపుల శాఖ' ఏర్పాటు చేశారా అంటూ సెటైర్లు > 2





- టీ-కాంగ్రెస్‌పై, ప్రభుత్వంపై ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే దిశగా రేవంత్ అడుగులు
- పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణలో తనవాళ్లు
- పదవిని పదిలపర్చుకునే దిశగా పావులు
- పాత కాంగ్రెస్ లీడర్లను పంపించే ప్లాన్?
- మెజారిటీ ఉన్నా బలం కోసం వెంపర్లాట
- పార్టీలో చేరికలపై తన టీమ్‌దే నిర్ణయం
- గత టీడీపీ సహచరులపైనే ప్రధాన దృష్టి
- కాంగ్రెస్ జిల్లా నేతలకూ చెప్పకుండానే?
- డిప్యూటీ సీఎంకూ అరకొర సమాచారమే!

**ఇదీ దృశ్యం:** సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మెడలో సీఎం పార్టీ కండువా కప్పినప్పుడు ఒకవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరోవైపు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి నిలుచున్నారు. ఈ చేరికతో సంబంధం లేని నిజామాబాద్‌కు చెందిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆ సమయంలో అక్కడికి వెళ్లడంతో మీరు కూడా రండి అని మంత్రి పొంగులేటి పిలవడంతో వచ్చి నిలుచున్నారు.

**ఉండాల్సిన దృశ్యం:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ (జగిత్యాల) కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నప్పుడు ఆ జిల్లాకు చెందిన సీనియర్ నేతలు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో పాటు మాజీమంత్రి, సీనియర్ నేత, ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అక్కడ ఉండాలి. జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపైనే బీఆర్ఎస్ తరఫున సంజయ్‌కుమార్ గెలుపొందారు.

వాస్తవానికి ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే సమాచారం ఆ జిల్లాకు చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఇద్దరికీ తెలియదు. జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కనీసం సమాచారం లేదు. ఆయనను తీవ్ర మనస్తాపానికి గురి చేసింది కూడా ఇదే. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో జీవన్‌రెడ్డి కన్నీళ్లు పెట్టుకున్న సందర్భం మొదటిసారి. > 3



### జీవన్‌రెడ్డికి పొగ?

- కరీంనగర్ కాంగ్రెస్‌లో రేవంత్ చిచ్చు
- జీవన్‌రెడ్డిని వదిలించుకునే స్కెచ్?
- విఫల నేతగా ముద్రవేసి పంపే ప్లాన్?
- సంజయ్‌కి కండువా అందుకేనా?
- రేవంత్ తీరుపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం.. జగిత్యాలలో ఆందోళన
- రాజీనామాకు సిద్ధమైన జీవన్‌రెడ్డి
- జగిత్యాలకు మంత్రి దుద్దిళ్ల, నేతలు
- కొనసాగుతున్న బుజ్జగింపులు
- జీవన్‌రెడ్డి సీనియర్ నేత, ఆయనకు హామీ ఇచ్చే స్థాయిలో మేము లేము
- మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్య > 2



రాజ్యసభలో బీఆర్ఎస్ ఉప నాయకుడిగా తనను నియమించడంపై సోమవారం పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావును ఎర్రవెల్లిలో కలిసి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకు బీఆర్ఎస్!

- అనర్హతపై తాడోపేడో తేల్చుకునేందుకు నిర్ణయం
- దానం నాగేందర్ పార్టీ మారి మూడు నెలలు
- నేటికీ నిర్ణయం ప్రకటించని శాసనసభ స్పీకర్
- సుప్రీంకోర్టు తలుపుతట్టే యోచనలో బీఆర్ఎస్

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నది. ప్రజాతీర్పునకు విరుద్ధంగా కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ అన్ని కోణాల్లో న్యాయ సలహా, సంప్రదింపులు జరుపుతున్నది. తమ ఫిర్యాదులను స్పీకర్ పట్టించుకోని కారణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ > 2వ పేజీలో



### 3 నెలల్లో తేల్చాలి!

- ఈ వ్యవధిలోగా ఫిరాయింపుదారుల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి > 2
- ఎన్సీపీ, శివసేన కేసుల్లో గతంలో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు



### భారతీయ న్యాయ సంహిత 2023

#### నేటి నుంచి ప్రత్యేక విశ్లేషణలు 'నిపుణ'లో

బ్రిటిష్‌కాలం నాటి చట్టాల్లో మార్పులు చేసి కొత్తగా రూపొందించిన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అనే మూడు కొత్త చట్టాలను రాష్ట్రపతి నిరుడు ఆమోదించగా.. అవి జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మూడు చట్టాల గురించి ప్రత్యేక విశ్లేషణలు నమస్తే తెలంగాణ 'నిపుణ'లో నేటి నుంచి..

## నేతన్నలవి సర్కారు హత్యలే



**ఉపాధిలేక ఉసురు పోతున్నా ఆదుకోరా?**

- బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారమివ్వాలి
- తెలంగాణలో మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం
- గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నలను బలిపెట్టొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): చేనేత కార్మికులవి ఆత్మహత్యలు కాదని, అవి సర్కారు హత్యలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఉపాధి లేక నేత కార్మికులు ఉసురు తీసుకుంటున్నా సర్కారు ఆదుకోదా? అని ధ్వజమెత్తారు. బలవన్మరణాలకు పాల్పడిన నేతన్నల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంపై ఉన్న అక్కసును ప్రజలపై తీర్చుకోవద్దని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నేతన్నలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో వరుసగా చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆ కుటుంబాలను ఆదుకొని చేనేత రంగానికి ప్రోత్సాహకాలను పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. గత పదేండ్లు చేతి నిండా పనులతో కళకళలాడిన చేనేత రంగం.. ఇందిరమ్మ రాజ్యం (సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం) సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో వస్త్ర పరిశ్రమ > 3వ పేజీలో

## హైదరాబాద్ ఆమ్రపాలికి!

### ఏకంగా ఐదు విభాగాల బాధ్యతలు



1. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్
2. మెట్రోపాలిటన్ అథారిటీ జాయింట్ కమిషనర్
3. మూసీ రివర్‌ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్
4. హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్
5. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్

- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గానూ పగ్గాలు
- రాష్ట్రంలో 44 మంది ఐఏఎస్‌ల బదిలీ
- జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి
- విద్యుత్తు కార్యదర్శిగా రొనాల్డ్‌రాస్

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): 'మార్పు' అంటే రాష్ట్రంలో రెండు నెలలకోసారి ఐఏఎస్‌ల పోస్టింగ్‌ల మార్పు అన్నట్టుగా మారింది. ఓచోట కుదురుకోకముందే మరోచోటుకు బదిలీ అవుతుండడంతో అక్కడైనా సరిగా ఉంటామో? లేదోనని సదరు ఉన్నతాధికారులు పాలనపై దృష్టి పెట్టలేకపోతున్నారు. గడిచిన ఏడు నెలల్లో కొందరు ఐదుసార్లు బదిలీ అయినవారుండగా, మరికొందరు సగటున రెండు నెలలకోసారి ట్రాన్స్‌ఫర్ అయిన అధికారులున్నారు. కనీసం రెండేండ్లయినా ఓచోట పనిచేస్తే ఆ ప్రాంతానికి, శాఖకు ఏదైనా న్యాయం జరుగుతుందని, > 10వ పేజీలో

### బదిలీల బంతాట!

- 2 నెలలకోసారి పోస్టింగ్ మార్పు
- కుదురుకోకముందే మరోచోటుకు
- ఐపీఎస్ రంగనాథ్‌కు మళ్లీ ట్రాన్స్‌ఫర్
- 7 నెలల్లో ఐదుసార్లు స్థానచలనం
- తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్‌గా
- సీడీఎంఏకు.. ఆరునెలల్లో నలుగురు!
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో మళ్లీ బదిలీ
- కొత్తగా గౌతమ్‌కు అదనపు బాధ్యత
- కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డు

### ఎమర్జెన్సీపై వాగ్యుద్ధం

- అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం
- వాడివేడిగా మొదలైన లోక్‌సభ సమావేశాలు
- మొదటి రోజున ఎంపీలుగా సభ్యుల ప్రమాణం
- తొలుత ప్రధాని మోదీ, తర్వాత కేంద్ర మంత్రులు
- నేడు కూడా కొనసాగనున్న ప్రమాణ కార్యక్రమం
- రాజ్యాంగం పుస్తకాలతో సభకు విపక్ష ఎంపీలు
- 18వ లోక్‌సభ కొత్త స్పీకర్ ఎన్నిక రేపు > 7



రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నిస్తూ సోమవారం నాంపల్లిలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ముట్టడించిన విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నాయకులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

### నిరుద్యోగుల పోరుబాట

- కాంగ్రెస్ హామీల మోసంపై టీజీపీఎస్సీ ఆఫీసు ముట్టడి
- జాబ్ క్యాలెండర్ ఏమైంది అంటూ ప్లకార్డులతో నినాదాలు
- పలువురు విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నాయకుల అరెస్ట్ > 5

**రాణాలోనే ఓయూ నేత దీక్ష**



### రాత్రి 11 దాటితే తన్నుడే?

- జులాయిగా తిరిగితే కఠిన చర్యలు
- దుకాణాలు బంద్ చేయాల్సిందే
- హైదరాబాద్ ప్రజలకు పోలీసుల హెచ్చరిక అంటూ సోషల్‌మీడియాలో వైరల్
- కాంగ్రెస్ ఎక్స్ ఖాతా నుంచి పోస్ట్
- మండిపడిన బీఆర్ఎస్, ఎంపీ అసద్
- ఆంక్షలు లేవని పోలీసుల వివరణ > 3
- నేరాలను అదుపు చేయటం చేతగాక
- ఇవేం పిచ్చిపనులంటూ నెటిజన్లు ఫైర్

## రైతు భరోసా ఎవరికి వద్దు?



- నిబంధనలపై కాంగ్రెస్ సర్కారు కసరత్తు
- రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ
- రైతువేదికల్లో నేడు ప్రత్యేక సమావేశాలు
- సీఎం అంటే కరెక్షన్ మాస్టర్: తుమ్మల

హైదరాబాద్, జూన్ 24(నమస్తే తెలంగాణ): రైతుభరోసా ఎవరెవరికి ఇవ్వొద్దు? ఏ ఊళ్లో ఎంతమందికి కోతలెయ్యాలి? ఎవరెవరిని అనర్హులుగా ప్రకటించాలి? కొంతమంది రైతుల మీద 'అనర్హులు' అనే ముద్ర వేయడానికి ఎలాంటి నిబంధనలు రూపొందించాలి? రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇదే ధ్యాసతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. వెంటనే రైతువేదికల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. ఈ ప్రక్రియను మంగళవారమే చేపట్టనున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించగా, తాము అధికారంలోకి వస్తే ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. రైతులకు, కౌలురైతులకు కూడా ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రైతుభరోసా అందరికీ కాదు కొందరికే అన్న చర్చను లేవదీసింది. దీనిపై అసెంబ్లీలో చర్చించిన తరువాత విధి విధానాలు ఖరారు > 3వ పేజీలో

## ఓఎంఆర్ షీట్లూ తారుమారు!

- నీట్‌పై ఈడీ విచారణ జరపాలి
- సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
- జవాబులతో సహా ప్రశ్నపత్రం
- పీడీఎఫ్ ముందురోజే లీక్

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో విద్యార్థుల సమాధాన పత్రాల్లోని ఓఎంఆర్ షీట్లను జాతీయ పరీక్షల మండలి(ఎన్టీఏ) అధికారులు కొందరు తారుమారు చేశారని.. దీనిపై సీబీఐ, ఈడీతో సమగ్ర విచారణ జరిపించాలని తాజాగా > 7వ పేజీలో

### అక్రమాల నీట్ మనకొద్దు!

- పరీక్ష నుంచి రాష్ట్రం బయటకు రావాలి
- సుప్రీంలో రేవంత్‌రెడ్డి పిటిషన్ వేయాలి
- నీట్‌తో మన విద్యార్థులకు తీవ్ర నష్టం
- పరీక్ష నిర్వహణలో కేంద్రం అట్టర్‌ఫ్లాప్
- అక్రమాలపై ఈడీ విచారణ అక్కర్లేదా?
- సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి > 3
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్ డిమాండ్




నీట్ లీకేజీ నేపథ్యంలో కోల్‌కతాలో కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థులు

### జూనియర్ డాక్టర్ల సమ్మె

- ఎమర్జెన్సీ మినహా నిలిచిన వైద్యసేవలు
- సర్కారుతో ఫలించని చర్చలు > 5